


# కరపత్రం

SINCE 2014

సోమవారం జూన్ 01, 2026 సంపుటి : 2 సంచిక : 230 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## విద్యా వికాస పునర్నిర్మాణానికి

# నడుం బిగించాం

### విద్యా రంగంలో తెలంగాణ పనితీరు మెరుగైందని సీఎం రేవంత్.

- పీజీఐ ఫలితాలు ప్రభుత్వ కృషికి నిదర్శనమని వ్యాఖ్య.
- విద్యే అభివృద్ధికి తొలి కొలమానం అన్నారు.
- మోడల్ స్కూళ్లు, టీచర్ నియామకాలపై ప్రత్యేక దృష్టి.
- డిజిటల్ విద్య, మౌలిక సదుపాయాల విస్తరణ.
- విద్యా వికాస పునర్నిర్మాణానికి నడుం బిగించామని వెల్లడి.
- యంగ్ ఇండియా స్కూళ్లతో తెలంగాణను నంబర్-1గా తీర్చిదిద్దే లక్ష్యం.



హైదరాబాద్:
పాఠశాల విద్యలో తెలంగాణ పనితీరు గణనీయంగా మెరుగుపడిందని కేంద్ర విద్యాశాఖ.. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో పేర్కొనడం తమ ప్రభుత్వ రెండేళ్ల కృషికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధికి తొలి కొలమానం విద్య అని చెప్పారు. విద్య ఒక్కటే పేదరికాన్ని నిర్మూలించి, సమాజాన్ని జాగృతం చేయగలదని తాను బలంగా విశ్వసించినట్లు తెలిపారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని 'ఎక్స్'లో పోస్టు చేశారు.
ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యాశాఖ బాధ్యతలు స్వయంగా తీసుకుని.. రెండేళ్లుగా తెలంగాణ మోడల్ స్కూళ్ల ఏర్పాటు, నూతన ఉపాధ్యాయుల నియామకం, డిజిటల్ విద్యకు ప్రాధాన్యం, ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్ సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, డ్రాపౌట్ల నియంత్రణ వంటి అంశాలపై బలమైన కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు.
పదేళ్లలో జరిగిన విద్య విధ్వంసం నుంచి విద్యా వికాస పునర్నిర్మాణానికి నడుం బిగించామన్నారు. తాజా ఫలితాలతో సంతృప్తి పడట్లేదని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం పూర్తయి.. భవిష్యత్‌లో ఈ పాఠశాలలు దేశ విద్యా వ్యవస్థలో తెలంగాణ స్థానాన్ని నెంబర్ వన్‌గా నిలబెడతాయన్న విశ్వాసం ఉందన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా

## 'సర్'పై అప్రమత్తంగా ఉండాలి



- 'సర్'పై అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ పిలుపు.
- జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం.
- ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచన.
- కేసీఆర్ 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చారని వ్యాఖ్య.
- కాంగ్రెస్ హామీలపై కేటీఆర్ విమర్శలు.
- ఇండ్ల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ.
- రైతు డిస్కంపై తీవ్ర విమర్శలు.
- ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలని సూచన.

హైదరాబాద్:
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. క్లాసిక్ గార్డెన్‌లో బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 25 నుండి సర్ ప్రారంభమవుతుందని.. సర్'పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలకు వారానికి మూడు రోజులు పవర్ హాలిడే ఉండేది. 65 సంవత్సరాలలో కాంగ్రెస్ చేయని పని ఆరు నెలల్లో కేసీఆర్ చేసి చూపించారు. 24 గంటల పాటు రైతులకు, పరిశ్రమలకు కేసీఆర్ నాణ్యమైన కరెంటు ఇచ్చారు" అని కేటీఆర్ గుర్తు చేశారు. "వ్యవసాయానికి రోజుకు మూడు గంటల కరెంటు ఇస్తే చాలు అన్నా రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తామని ప్రగల్భాలు పలుకుతున్నాడు. 35 వేల ఓటర్లు డిఫెన్స్ ల్యాండ్‌లో ఇల్లు కట్టుకున్నారు. వారి ఓటు హక్కు ఉండాలంటే సర్‌లో నమోదు చేసుకోవాలి.

2లో..

## మత సామరస్యమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానం: మంత్రి పొంగులేటి

- మత సామరస్యమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని పొంగులేటి.
- అన్ని మతాల గౌరవం, సంస్కృతి పరిరక్షణకు కట్టుబాటు.
- గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనుల పూర్తి లక్ష్యం.
- భద్రాచలం అభివృద్ధికి ?350 కోట్ల పనులకు శంకుస్థాపన.
- దేవాలయాల అభివృద్ధికి ?1,000 కోట్లు మంజూరు.
- చర్చిలు, మసీదుల అభివృద్ధికీ సమాన ప్రాధాన్యం.
- గణపేశ్వరాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



మిగతాది 2లో



## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

శంషాబాద్:
హాంకాంగ్ నుంచి రహస్యంగా తీసుకొచ్చిన రూ.7 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని శంషాబాద్ విమానాశ్రయ అధికారులు పట్టుకున్నారు.

2లో



## మా మధ్య అంతర్యుద్ధం తీసుకురావాలని చూస్తున్నారు: తెలంగాణ భాజపా చీఫ్

హైదరాబాద్:
మల్కాజిగిరిలో ఎంపీ ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండటంపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. భాజపా నేతల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని, తమ మధ్య అంతర్యుద్ధం తీసుకురావాలని చూస్తున్నారని అన్నారు. ఫ్లెక్సీలపై డీజీపీ, సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.



మిగతాది 2లో

## ఒక్క గురుకుల పాఠశాలకైనా శంకుస్థాపన చేశారా?: మంత్రి లక్ష్మణ్

- » కేటీఆర్‌కు మంత్రి లక్ష్మణ్ సవాల్.
- » గురుకులాలపై బీఆర్ఎస్ విమర్శలు ఖండన.
- » ఒక్క పాఠశాలకు శంకుస్థాపన చేశారా? ప్రశ్న.
- » అవినీతి ఆరోపణలు నిరాధారమని వ్యాఖ్య.
- » పెండింగ్ బిల్లులు తామే చెల్లిస్తున్నామన్నారు.
- » కాంగ్రెస్‌పై విమర్శలు మానుకోవాలన్నారు.

హైదరాబాద్:
పదేళ్ల హయాంలో ఒక్క ఎస్సీ గురుకుల పాఠశాలనూ నిర్మించడం చేతగాని బీఆర్ఎస్ నేతలకు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డి పాలనను విమర్శించే నైతికత లేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..



## 'బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది'

- రైతు డిస్కంపై హరీష్‌రావు విమర్శలు.
- రేవంత్ మాటలు, వాస్తవాలు వేరని వ్యాఖ్య.
- రైతు డిస్కం రైతులకు ఉరిగా మారుతుందని ఆరోపణ.
- 24 గంటల ఉచిత కరెంట్‌కు మంగళం పాడారని విమర్శ.
- బడేభాయ్ చెప్పినట్టే రేవంత్ నడుస్తున్నారని వ్యాఖ్య.
- లిఫ్ట్ ఇరిగేషన్‌కు డిస్కం శాపమని ఆరోపణ.
- ప్రాజెక్టులను వరదల సమయంలోనే నింపుకోవాలన్నారు.

సిద్దిపేట:
ఉచిత విద్యుత్ కరెంట్ విషయంలో బడేభాయ్ చెప్పినట్టు సీఎం రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది.



## గంటల వ్యవధిలో తండ్రి, కుమారుడి మృతి

కల్హేర్:
తండ్రి మరణాన్ని తట్టుకోలేక గంటల వ్యవధిలో కుమారుడు మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని మార్డి గ్రామంలో చోటుచేసుకుంది.

## దేశంలో మక్కలు కొన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- 14 లక్షల టన్నుల మక్కల కొనుగోలు పూర్తి.
- ఇబ్బందులు ఉన్నా కొనుగోళ్లు కొనసాగింపు.
- గోదాంలు నిండడంతో ఇతర రాష్ట్రాలకు తరలింపు.
- నష్టం వచ్చినా రైతులకు అండ.
- 65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు.
- వరి కొనుగోళ్లలోనూ తెలంగాణే అగ్రస్థానం.

హైదరాబాద్:
దేశంలో మొక్కజొన్నలు కొన్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 14 లక్షల టన్నుల మక్కలు కొన్నట్లు చెప్పారు. మక్కల కొనుగోలుపై మంత్రి ఆదివారం మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వ చర్యల వల్ల కొనుగోలులో కొంత ఆలస్యమైంది. లారీలు, కూలీలు, డీజిల్ కొరత ఉంది. అయినా, రాష్ట్రంలో గోదాంలు నిండటంతో పొరుగు రాష్ట్రాలకు పంపుతున్నాం. మక్కల కొనుగోలు వల్ల



2లో..

నష్టం వచ్చినా.. రైతులను ఆదుకుంటాం. దేశంలో అత్యధికంగా వరి కొనుగోలు చేసిన రాష్ట్రం కూడా తెలంగాణనే. ఇప్పటి వరకు 65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం" అని మంత్రి తెలిపారు.

## 'సర్' పై ప్రతి ఒక్కరు అప్రమత్తముగా ఉండాలి'

హైదరాబాద్:
'సర్' ఇప్పుడు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, దీని పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందన్నారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించగా అందులో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. 'సర్' ఇప్పుడు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.



కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జూన్ 01, 2026

# ‘సర్’పై అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో మొత్తం బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించారు. గ్రామాల్లో రేవంత్ 420 మోసపూరిత హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లు వేశారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంటే మనం నెత్తి మీద పెట్టుకున్నాం.

..సుమారు 2 లక్షల పట్టాలు కేసీఆర్ ఇచ్చారు.. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇండ్ల పట్టాలు అయినా రేవంత్ ఇచ్చారా?. స్కూటీ లేదు లూటీ మాత్రం నడుస్తుంది. రైతుబంధు లేదు రాహుల్ బంధు నడుస్తుంది. రైతులకు యూరియా ఇచ్చే దిక్కు లేదు. ధాన్యం కొనే దిక్కు లేదు కానీ.. రైతులకు రైతు డిస్కం తెస్తారంటా?. రైతులకు ఊరి వేయడానికే రైతు డిస్కం తెస్తున్నారు. పశ్చిమ బెంగాల్ లో 95 లక్షల ఓట్లు సర్ పేరుతో తీసేశారు.. కోర్టుకు వెళ్లారు.. కోర్టులో ఉండగానే ఎన్నికలు జరిగాయి బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. అందరూ సర్‌లో పాల్గొని.. మన ఓట్లు తొలగించకుండా మనం అప్రమత్తంగా ఉండాలి” అని కేటీఆర్ సూచించారు

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

మొదటిపేజీ తరువాయి

అధికారుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన దీపక్ జోస్‌కుట్టి వ్యక్తిగత పనుల కోసం హాంకాంగ్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఏడు కిలోల గంజాయిని తన సామగ్రిలో పెట్టుకొని క్యాథే పసిఫిక్ ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కి శంషాబాద్‌లో దిగాడు. భద్రతాధికారులు తనిఖీలు చేయగా గంజాయి రవాణా గుట్టురట్టయింది. అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఒక్క గురుకుల పాఠశాలకైనా శంకుస్థాపన చేశారా?: మంత్రి లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ హయాంలో ఒక్క గురుకుల పాఠశాలకైనా శంకుస్థాపన చేసినట్లు కేటీఆర్ నిరూపించాలని, అందుకు తానేక్కడికి రమ్మన్నా వస్తానని సవాల్ విసిరారు.గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు టెండర్ ప్రక్రియ పూర్తి కాకముందే.. ఏదో అవినీతి జరిగింది అంటూ కేటీఆర్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిత్యం బురద జల్లే ప్రయత్నం చేస్తున్న ఆయన.. ముందు నిజాలు మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను సైతం తామే చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.

## ‘బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది’

మొదటిపేజీ తరువాయి

డిస్కంల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నది వేరు.. వాస్తవం వేరని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం (మే29) సిద్ధిపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.

24గంటల విద్యుత్ ఇవ్వడం కోసమే రైతు డిస్కం ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ అంటున్నారు. కానీ వాస్తవం ఏంటంటే? రైతు డిస్కంతో 24 గంటల ఉచిత విద్యుత్ రానే రాదు. రైతు డిస్కం రైతులకు ఉరి తాడుగా మారబోతుంది.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పాలిట రైతు డిస్కం శాపంగా మారుతుంది. మేం పద్దతిగా ఆధారాలతో మాట్లాడుతాం. రేవంత్ రెడ్డిలా బట్ట కాల్చి మీద వేయం.

ఆర్పీడీసీఎల్ ఏర్పాటుతో కనీసం ఏడు గంటల కరెంట్ కూడా రాదు. 13గంటలకు మించి రైతులకు కరెంట్ రావడం లేదు. రైతులకు మూడు గంటలు కరెంట్ చాలు అని కోదండరెడ్డి మాట్లాడుతున్నారు.

గుజరాత్‌లో రైతులకు ఏడుగంటలే కరెంట్ ఇస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే ఓట్లు అడుగుతానని రేవంత్ చెప్పాలి. రేవంత్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడింది. టీజీఆర్పీడీసీఎల్ థర్మల్ పవర్ ఇవ్వరట.. సోలార్ పవర్ మాత్రమే ఇస్తారట. బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది. వరద వచ్చినప్పుడే ప్రాజెక్టులు నింపుకోవాలి’ అని వ్యాఖ్యానించారు.

## ‘సర్’ పై ప్రతి ఒక్కరు అప్రమత్తముగా ఉండాలి’

మొదటిపేజీ తరువాయి

‘సర్’ పేరుతో ఓట్లు తొలగించడం జరుగుతుంది. ఓటు అనేది ప్రతి ఒకరి హక్కు. అంబేద్కర్ మనకు ఓటు హక్కు కల్పించారు. ‘సర్’ పై ప్రతి ఒక్కరు అప్రమత్తముగా ఉండాలి. ఓటు హక్కు తొలగించే హక్కు ఎవరికి లేదు. కానీ ఈ కేంద్రం ‘సర్’ పేరుతో తొలగిస్తుంది. 18 సంవత్సరాల నిండిన వారు ఓటు ఎన్రోల్ మెంట్ చేసుకోవాలి. బీఆర్ఎస్ మెంబర్ షిప్ డ్రైవ్ కూడా పెద్ద ఎత్తున జరగాలి.

ఈసారి మెంబర్ షిప్ డ్రైవ్ డిజిటల్ లో చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి పనులు చేశాం. కంటోన్మెంట్ ప్రజలు సురక్షిత మంచినీరు అందజేశాం. అలవీ కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం వచ్చాక.. హామీలు గాలికి వదిలేశారు. ఒక్క పథకం సక్రమంగా అమలు కావడం లేదు. మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది’ అని మండిపడ్డారు.

## గంటల వ్యవధిలో తండ్రి, కుమారుడి మృతి

మొదటిపేజీ తరువాయి

కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు.. మార్ది గ్రామానికి చెందిన బొమ్మల పోచయ్య (60), దుర్గమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పోచయ్య కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. చిన్న కుమారుడు బొమ్మల రాజు (36)కు పక్షవాతం రావడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పోచయ్య శనివారం రాత్రి మృతి చెందాడు. తండ్రి మరణవార్త విని తల్లడిల్లిన రాజు.. ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గంటల వ్యవధిలోనే తండ్రి, కుమారుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఆదివారం మార్దిలో ఇద్దరికి ఒకేసారి అంత్యక్రియలు నిర్వహించారు.

## గ్రేటర్ పరిధిలో ముగిసిన సమ్మర్ ఆఫర్ జూన్ 1 నుంచి యథావిధిగా బస్సు ఛార్జీలు

ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ షాకింగ్ న్యూస్ చెప్పింది. వేసవి కాలంలో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రవేశపెట్టిన ప్రత్యేక సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్ ముగిసిందని తెలిపింది. మూడు నెలల పాటు మార్చి, ఏప్రిల్, మేలలో ఇచ్చిన రాయితీ గడువు ముగియడంతో జూన్ 1 నుంచి మెట్రో డీలక్స్, ఏసీ బస్సుల్లో పాత చార్జీలను యథావిధిగా పునరుద్ధరిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ మార్పుపై ప్రయాణికుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా ఈ మేరకు శనివారం (మే 30) క్లారిటీ ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో కొత్తగా ఎలాంటి ఛార్జీలను పెంచలేదని, కేవలం వేసవి కాలం కోసం ప్రత్యేకంగా అందించిన సమ్మర్ డిస్కౌంట్ గడువు మాత్రమే ముగిసిందని పేర్కొంది. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సంస్థకు సహకరించాలని అధికారులు కోరారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా సామాన్య ప్రయాణికులకు సుఖవంతమైన, ఏసీ ప్రయాణాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశ్యంతో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమ్మర్ ఆఫర్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారికి 2026, మార్చి నుంచి 2026, మే 31 2026 వరకు ఈ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. మూడు నెలల పాటు కొనసాగిన సాగిన ఈ ఆఫర్ గడువు ముగియడంతో జూన్ 1వ తేదీ నుంచి రాయితీకి ముందు ఉన్న పాత టికెట్ ధరలే అమలులోకి వస్తాయి.

# మత సామరస్యమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానం: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

మత సామరస్యమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానమని.. అన్ని మతాల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివారం (మే 31) కూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్ల, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు.

ప్రతి మతం ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క- సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.

సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు.

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

# మూడవ డిస్కమ్‌తో రైతులకు ఉరే

## రైతు డిస్కమ్‌ను బిఆర్ఎస్ వ్యతిరేస్తోంది

తెలంగాణ రైతాంగం పాలిట ఉరితాడుగా మారనున్న మూడవ డిస్కం ఏర్పాటును బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో రైతుల పక్షాన పార్టీ ముందుండి పోరాడుతుందని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కేసీఆర్ చేసిన రైతు అనుకూల కార్యక్రమాలు రైతుబంధు, ఉచిత విద్యుత్, ధాన్యానికి ధర ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. మూడవ డిస్కం తీసుకొస్తామని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ముందు రైతుల మోటార్లకు మీటర్లు పెట్టక తప్పదనడం రైతులను నిలువున మోసం చేసే ప్రయత్నమే అన్నారు. రైతులు కరెంట్ ఎంత వాడుతున్నారో తెలియడం లేదని కాబట్టి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడం తప్పదు కాబట్టి మూడవ డిస్కం పెడతామనడం సిగ్గుచేటు అన్నారు. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కేసీఆర్ 24 గంటలు రైతుకు ఉచిత కరెంట్ అందజేశారని రైతుల మోటార్లకు మీటర్లు పెడితే నాటి బిజెపి ప్రభుత్వం 30 వేల కోట్ల సబ్సిడీ ఇస్తామన్న లొంగలేదన్నారు. తన మెడ మీద తలకాయ ఉన్నంత వరకు రైతుల మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని తెలంగాణలో కేసీఆర్ తిరస్కరించాడన్నారు. మళ్లీ మీరు తెలంగాణలో రైతుల మోటార్లకు మీటర్లు పెట్టేందుకు ప్రయత్నిస్తూ 10 నుంచి 15 వేల కోట్ల రూపాయల వ్యాపారాన్ని అదానీ, అంబానీ లకు అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తుందన్నారు. మూడవ డిస్కం ఏర్పాటును బీఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, రైతుల పక్షాన ముందుండి పోరాడుతుందన్నారు. నిన్న జరిగిన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని 3 గంటలు ఉంటే చాలని మాట్లాడడం రైతులను ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలకు రూ.54 వేల కోట్ల రుణం ఉందని అవే కష్ట కష్టంగా నడుస్తున్నాయని అది చాలదు అన్నట్లు కొత్త డిస్కం ఏర్పాటుతో ఉచిత విద్యుత్ ను రద్దు చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయానికి వస్తే 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారంలో కొనుగోలు కేంద్రాలను మూసివేస్తామని అంటున్నారని అన్నారు. 2023లో కేసీఆర్ 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి డబ్బులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, సివిల్ సప్లయ్ అధికారుల అవినీతి కారణంగా మిల్లర్లు కొనలేక తాలు పేరు చెబుతూ బస్తాల సాకు చెబుతూ రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాల వద్దనే రైతులు పడిగాపులు కాస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఓటరు సవరణలో కొత్త ఓటర్లను చేర్చడంతో పాటు దొంగ ఓట్ల ఏరివేతలో ముందుండాలని, ఓటరు జాబితాలో తప్పులు లేకుండా నిజమైన ఓటర్లు ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు ఉప్పల ఆనంద్ పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయాలు

## 11 ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి గ్రీన్ సిగ్నల్

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, నగర అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన, సీఎంసీ కమిషనర్ సృజన ఆధ్వర్యంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మొత్తం 11 ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా పలు ప్రధాన రోడ్ల అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జె.జె.నగర్ నుంచి కొంపల్లి వరకు 30 మీటర్ల రోడ్డు అభివృద్ధి పనులకు, అలాగే అమీన్‌పూర్ కమాన్ నుంచి బండం కొమ్ము చెరువు వరకు 45 మీటర్ల రోడ్డు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. ఇక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఏఎస్సీఐ సేవల ప్రతిపాదనను కమిటీ ఉపసంహరించుకుంది. ఈ సమావేశంలో అన్నిటికంటే ముఖ్యంగా సీఎంసీ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఖానామెట్‌లో నిర్మించబోయే ఈ భవనానికి రూ. 161 కోట్లు మంజూరు చేశారు. అలాగే ఖైత్లాపూర్ లో జీ ప్లస్ 8 అంతస్తులతో అధునాతన కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని జీ ప్లస్ 12 అంతస్తుల వరకు విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజా సమస్యలు, దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారం కోసం టౌన్ ఎ÷-లానింగ్ ,ఇంజినీరింగ్ విభాగాలను బలోపేతం చేయాలని కమిటీ నిర్ణయించింది. ఫీల్డ్ తనిఖీలను వేగవంతం చేయడానికి టౌన్ ఎ÷-లానింగ్‌లోనూ, మౌలిక సదుపాయాల పనుల పర్యవేక్షణకు ఇంజినీరింగ్ విభాగంలోనూ అదనపు సిబ్బందిని నియమించనున్నారు. పరిపాలనా సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు వీలుగా కన్సల్టెన్సీ సపోర్ట్ సర్వీసుల వినియోగానికి కూడా కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా విలీనమైన యూఎల్బీల్లో దోమల నియంత్రణెళి లక్ష్యంగా ఎంటమాలజీ పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టనున్నారు. దీని కోసం ఫాగింగ్ మిషన్లు, ఇతర పరికరాల కొనుగోలుతో పాటు సిబ్బంది నియామకానికి ఓకే చెప్పారు. అలాగే నగరంలో చెట్ల నిర్వహణ, ప్రజా భద్రత కోసం 14 బకెట్ ల్యాడర్లను ఏర్పాటు చేయనున్నారు. నగర పచ్చదనం, బయోడైవర్సిటీని పెంచేందుకు రూ. 5.70 కోట్లతో అర్బన్ బయోడైవర్సిటీ కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.నగరంలో క్రీడా సౌకర్యాల లీజు ధరలు, వాటి కాలపరిమితి సవరణలకు కూడా స్టాండింగ్ కమిటీ ఆమోదం ముద్ర వేసింది.

# మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

## ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి

### - మరో 40మందికి తీవ్ర గాయాలు

మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆరుగురు మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్, అనుప్పూర్ జిల్లా, గింజ్రి గ్రామ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడానియా గ్రామానికి చెందిన 50 మందికి పైగా స్థానికులు ఒక మతపరమైన కార్యక్రమం కోసం బిజోరా గ్రామానికి ట్రాక్టర్‌లో బయల్దేరారు. వీరంతా వెనుక ట్రాక్టర్‌లో ఉన్నారు. ఈ క్రమంలో గింజ్రి గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లోని వారంతా ట్రాలీ కింద చిక్కుకుపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోయి, తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్తానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు పక్రియలో తీవ్ర జాప్యం

## ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతుల రాస్తారోకో

ధాన్యం కొనుగోలు పక్రియలో తీవ్ర జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని నమిలే గ్రామ రైతులు శనివారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండిపోవడం, తూకం పక్రియ ఆలస్యం కావడం, తరుగు పేరుతో ఇబ్బందులు పెట్టడం వంటి సమస్యలపై రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో రైతులు నమిలే క్రాస్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల నినాదాలతో ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి వారాల తరబడి ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల భయంతో రాత్రింబవళ్లు ధాన్యం కుప్పల వద్దే కాపలా కాస్తున్నామని తెలిపారు. వర్షం కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతిని భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడం, గన్నీ సంచుల కొరత, రవాణా వాహనాల సమస్యల కారణంగా కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయని రైతులు ఆరోపించారు. ధాన్యం తూకం వేసిన తర్వాత కూడా మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరుగుతోందని, దీంతో కొత్తగా వచ్చే రైతుల ధాన్యం నిల్వ చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు పక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే హామీలతో సరిపెట్టకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోళ్లు వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వెల్దుర్తిజెడ్పిటిసి అభ్యర్థిగా నిలబడాలని ఆశలోనీరుడు ప్రభాకర్...???

- వెల్దుర్తిఎంపీటీసీ బరిలో పోతరాజు కుమార్ గెలిస్తే వెల్దుర్తి ఎంపీపీ...???
- రిజర్వేషన్ల పర్వంతో రాజకీయ చరిత్రని తిరగరాసిన వెల్దుర్తి మండల రిజర్వేషన్ల పర్వం
- రిజర్వేషన్ లతోనే రిలాక్స్ లో ఉన్న అధికార పార్టీ బడ నాయకులు
- తమకు అనుకూలంగా రిజర్వేషన్ వచ్చిన అనుకున్న సమయానికి ఎన్నికలు జరగకపోవడంతో ఉన్న ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థులు
- జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలరిజర్వేషన్ల పర్వంతో నిరుత్సాహంతో పదవులపై ఆశపడినపలు పార్టీల నాయకులు



కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 31
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మండల కేంద్రాన్ని గతంలో రిజర్వేషన్ల పర్వంతో బడ నాయకులే రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించడమే కాకుండా వారికి తగినటువంటి పనులను ఉంచుకొని సర్పంచ్ గా ఎంపీటీసీగా జడ్పిటిసిగా ఎంపీపీగా పరులను విలినటువంటి బడా నాయకులకు తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల అనంతరం రెండు సంవత్సరాల తరువాత స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా బడా నాయకులకు చంపపెట్టు గా రిజర్వేషన్లు రావడంతో ఎన్నికల ప్రచారాలలో కూడా వారు వెనక ముందు ప్రచారాలను చేయడమే కాకుండా సరైన సమయాలలో ప్రచారాలలో పాల్గొన క పోవడంతో కూడా వారి పార్టీ తరపు నుండి నిలబడిన అభ్యర్థులు ఓటమిలకు కారణం కావచ్చునని ఎన్నికల ఫలితాల తర్వాత ఆలోచనలు పడిన నాయకులు ఉన్నారని ప్రస్తుతం వెల్దుర్తి రాజకీయం జడ్పిటిసి ఎంపీటీసీ రిజర్వేషన్ అవ్వడమే కాకుండా వెల్దుర్తి ఎంపీపీ పీఠాన్ని ఎస్సి రిజర్వేషన్ కి కేటాయించడం ఎంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పార్టీ నాయకులు ఎస్సీ రిజర్వేషన్ కోట కింద జెడ్పిటిసి ఎంపిపి పదవులు ఆశిస్తున్న జడ్పిటిసి గా అందుగులపల్లి గ్రామానికి చెందిన నీరుడు ప్రభాకర్ వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన పోతరాజు కుమార్ ఎంపీటీసీ గా నిలబడితే తాను గెలుపు ఖాయమని గెలిచిన అనంతరం వెల్దుర్తి ఎంపీపీగా తాను బరిలో ఉంటానని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు గత స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పోతరాజు కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపునుండి సర్పంచ్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వకుండా కూడా తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలబడి ఓటమి పాలు అయ్యాడు తన ఓటమి తాను ఎంపీటీసీ అభ్యర్థిగా నిలబడితే కచ్చితంగా తాను గెలుపొందడం ఆయామని ఆయన ఎంతో ఉత్సాహంగా అభిప్రాయాన్ని కంఠముక్తంగా వ్యక్తం చేశారు రానున్న ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో తన మిత్రుడు అయినటువంటి అందుగులపల్లి గ్రామానికి చెందిన నీరుడు ప్రభాకర్ తనకు ఊహ తెలిసినప్పటి నుండి వారి తాత ముత్తాతలే కాదు తన తండ్రి కూడా కాంగ్రెస్ పార్టీ అంటే వారికి నరాలలో ఒక నరంల కాంగ్రెస్ పార్టీ అంటేనే వారి కుటుంబంగా భావించే తన తండ్రి అడుగుజాడల్లోనే తాను పయనించడం కాంగ్రెస్ పార్టీ సభలు సమావేశాలు జరుగుతున్నాయి అంటే తనకు ఎటువంటి పనులు ఉన్న వదులుకొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మంచి మనసున్న వ్యక్తి అని వెల్దుర్తి మండల ప్రజలు గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పరిపాలనలో ఎంతోమంది పదవుల కోసం పార్టీలు మారిన తాము మాత్రం పార్టీలను మారలేదని ఇకనైనా తమ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ధర్నాలు ప్రస్తారోకోలు ర్యాలీలు తీసిన కూడా తాము పాల్గొన్నామని ప్రస్తుతం తమకు ఎస్సీ రిజర్వేషన్ల పర్వంతో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉన్నాయి అందుకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రతి ఒక్క కార్యకర్తలకు మాకు ఒక్కసారి ఎన్నికల్లో నిలబడే అవకాశాన్ని అవకాశం ఇవ్వడమే కాదు అందరి సహకారం మాపై ఉంటే గెలుపు మనదే అధికారం మనది ఉన్నది కాబట్టి గెలుపు పగ్గాలు మన పార్టీ నాయకుల చేతుల్లోని ఉందని స్వార్థపర రాజకీయం చేయకుండా పార్టీ పరువు కోసం పాకులాడుతున్న నాయకులను గమనించి రానున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో సరైన అభ్యర్థిని ఎన్నుకొని పార్టీ పరుగులు నిలబడే విధంగానే మనం అందరం కాంగ్రెస్ పార్టీ నాయకులం కలిసికట్టుగా ఉండి మన పార్టీకి చెందిన జడ్పిటిసి ఎంపిటిసి లను గెలిపించుకొని ఎంపీపీ పదవికి మనమే ఎంపీడీవో కార్యాలయం లోకాంగ్రెస్ పార్టీ కి చెందిన జడ్పిటిసి ఎంపీపీ పదులను ఆశ్రయించాలని ఇరువురం పత్రిక ముఖంగా తెలియజేయడం జరుగుతుందని వారు వారి ఆశ భవాని వ్యక్తం చేశారు

## మెట్టుపల్లి లో అన్నదాన కార్యక్రమం

- పాల్గొన్న మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్



గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి
మెట్ పల్లి పట్టణంలో మురళి కృష్ణ దేవాలయంలో పౌర్ణమి అన్న ప్రసాదం (భోజనాలు) వితరణ కార్యక్రమాన్ని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రముఖ వ్యాపారవేత్తలు, భక్తులు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే బెల్టులు ప్రధానం పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే




గాజంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి
కోరుట్ల పట్టణంలోని జీజీఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బెల్ట్ ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.

## ఆందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర రాజనర్సింహ సుడిగాలి పర్యటన

కరపత్రం ప్రతినిధి అందోలు
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం మునిపల్లి, రాయికోడ్ మండలాల్లో పర్యటించారు. గురుకుల కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, టూరిజం హోటల్, బ్రిడ్జిలు, రోడ్డు పనులకు సంబంధించిన పలు అభివృద్ధి స్థలాలను పరిశీలించారు. సుమారు రూ.42 కోట్లకు పైగా పనులకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థలు, టూరిజం ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

– విద్యారంగానికి ప్రాధాన్యం

మునిపల్లి మండలం బుధేరలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ?6.80 కోట్లతో నిర్మించనున్న నూతన అకడమిక్ బ్లాక్ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. 24 తరగతి గదులతో నిర్మించే ఈ బ్లాక్‌ను గురుకుల సొసైటీ నిధులు, ఎం ఆర్ ఎఫ్ సంస్థ సీ ఎస్ ఆర్ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రిన్సిపాల్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు.అనంతరం లింగంపల్లి గ్రామంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ a జూనియర్ కళాశాలను సందర్శించారు. గత ఏడాది కూలిపోయిన పాత భవన స్థలంలో ?11 కోట్లతో నిర్మించనున్న అకడమిక్ బ్లాక్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.టూరిజం, రవాణా అభివృద్ధి కంకోల్ రోడ్డు టోల్ గేట్ వద్ద తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో 3 ఎకరాల్లో ?25 కోట్లతో నిర్మించనున్న హరిత హోటల్, కన్వెన్షన్ సెంటర్ స్థలాన్ని మంత్రి పరిశీలించారు.

# ముగిసిన కరీంనగర్ బిజెపి శిక్షణ తరగతులు

కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 31
రెండు రోజులు, 12 సెషన్స్. బిజెపి కీలక నేతల దిశా నిర్దేశంతో కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణ తరగతులు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కరీంనగర్ బిజెపిలో వివిధ స్థాయిలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయి పనిచేస్తున్న కార్యకర్తలు ,నాయకుల కోసం శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి ) లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ న మహా అభియాన్ పేరుతో శిక్షణ తరగతులు ప్రారంభించింది. శిక్షణా తరగతులలో 346 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్ . రామచందర్ రావు శిక్షణ తరగతులను ప్రారంభించి పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంస్థాగత బలోపేతం , భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. అలాగే పార్టీ నీ మరింత బలోపేతం చేసే దిశలో 12 కీలక అంశాలపై బిజెపి రాష్ట్ర ముఖ్య కీలక నేతలు అయ్యంగారీ ప్రభాకర్ రెడ్డి, దేవకి వాసుదేవరావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమ , , గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , పో రెడ్డి కిషోర్ , రంజిత్ మోహన్, మురలీధర్ రావు , కడగంచి రమేష్ , కరీంనగర్ ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భాను జి ల ద్వారా పార్టీ శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. ఒక్కో అంశంపైబిజెపి ముఖ్య నేతలు 45 నిమిషాలనుండి గంటకు పైగా ప్రసంగించారు. పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతం , లక్ష్యాలు, అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలి. అధికారంలోకి రావాలంటే ఏమి చేయాలి. పార్టీని సంస్థాగతంగా




మరింత బలోపేతం చేయడం ఎలా. ప్రజాక్షేత్రంలో ఏయే కార్యక్రమాలు చేపట్టాలి. లనే ప్రధాన అంశాలే ఎజెండాగా బిజెపి రెండు రోజుల శిక్షణ తరగతులు జరిగాయి.
శిక్షణ తరగతుల ముగింపు (సమారోప్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ సి. హెచ్ .విద్యాసాగర్ రావు హాజరై మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లి, పార్టీ నీ మరింత విస్తరించడానికి కృషిచేయాలన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విషయాలను , అంశాలను ఆచరించి బిజెపి నీ బలమైన శక్తిగా తీర్చిదిద్ది, సమాజంలో మంచి నాయకులుగా, కార్యకర్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. శిక్షణా తరగతుల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు,




మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకట్ రెడ్డి , సాయిని మల్లేశం , ఎర్రబెల్లి సంపత్ రావు , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు గుగ్గిలపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్ , పుప్పాల రఘు , దండు కొమురయ్య లతోపాటు కార్పొరేటర్లు , సర్పంచులు , ప్రజా ప్రతినిధులు , మండలాల , జోన్ అధ్యక్షులు, వివిధ మోర్చా బాధ్యులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీ ఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం, పుస్తకావిష్కరణ

కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 31
కరీంనగర్ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు. టీ ఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీ ఎన్జీవోల అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో సూపరింటెండెంట్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన చింతలపల్లి రాజు రెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగ జీవిత అనుభవాలను సమాజానికి ఉపయోగపడే విధంగా పుస్తక రూపంలో అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం చింతలపల్లి రాజు రెడ్డి, ఇరిగేషన్ శాఖకు చెందిన ఒంటెల వెంకటరెడ్డి, రవీందర్‌లను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమైన



ప్రక్రియ అయినప్పటికీ వారు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏల అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లి ప్రభుత్వానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఇటీవల కొందరు ఉద్యోగులు ప్రలోభాలకు లోనై అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కొద్దిమంది చేస్తున్న తప్పిదాల వల్ల యావత్ ఉద్యోగ వ్యవస్థకు చెడ్డపేరు వస్తోందని, ఉద్యోగులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వానికి, ప్రజలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అవినీతి చర్యలకు దూరంగా ఉండి కుటుంబాల గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, టీఎన్జీవోల జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్ సురేష్, మామిడి రమేష్, పోల్ కిషన్, గోవిందపతి శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, నాగభూషణం, సందీప్, అస్గర్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మరోమారు ఉగ్రదాడులకు యత్నం

### 9మందిని అరెస్ట్ చేసిన ఢిల్లీ స్పెషల్ పోలీసులు

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అణుకేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్ఎ÷-లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారం నడుమ అక్కడి పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నిఘా వర్గాల, కేంద్ర పారామిలిటరీ దళాలతో సమన్వయంతో అన్ని జిల్లా యూనిట్స్ హైఅలర్ట్‌లో ఉంటున్నాయి. ఇక గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో పోలీసులు వైట్ కాలర్ ఉగ్రవాదంపై కూడా గట్టి నిఘా పెట్టారు.

# అంత్యపుష్కరాలను ఏటీఎంగా మార్చుకున్న దుద్దిళ్ల కుటుంబం...

- పుష్కర ఏర్పాట్లకు కేటాయించిన రూ.30కోట్లను మింగేసిండ్లు
- కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దిగజార్చుతున్న దుద్దిళ్ల దంపతులు
- 40లక్షల భక్తుల అంచనాతో చిరువ్యాపారులకు నష్టం చేస్తుండ్లు
- గోదావరి పుష్కరాల్లోనైనా దోపిడి లేకుండా ఈ ప్రాంత ప్రతిష్ట పెంచాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





కరపత్రం ప్రతినిధి మంథని మే 30

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నమని చెప్పుకునే సరస్వతీ అంత్య పుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంగా ఉపయోగపడుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మహదేవ్ పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ -శైలజ దంపతులు పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించిన ఆది పుష్కరాల్లో ఏ దోరణి అవలంబించారో అదే దోరణి అంత్యపుష్కరాల్లో అవలంబించారని అన్నారు. ఆది పుష్కరాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఖర్చు చేసిన దానిని ఆర్‌టీఐ ద్వారా ఎంత ఖర్చు చేసిండ్లు దేనికి ఖర్చు చేసిండ్లని అడిగితే కనీసం లెక్కలు చూపించడం లేదని, దేవాదాయ శాఖ ఎంత డబ్బు వెచ్చిందని అడిగితే చూపించకుండా సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఉన్నాయని వివరాలు చెప్పకూడదంటున్నారన్నారు. ఆలయ ఆస్తులు ఎన్ని ఉన్నయి డబ్బులు ఎంత ఉందన్నది చెప్పకూడదని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌లో ఉంది కానీ చేసిన ఖర్చు చెప్పకూడదని ఎక్కడ లేదన్నారు. ఆడిట్ లేని డబ్బును ఎక్కువగా నొక్కేయవచ్చున్నదే వారి ఆలోచన అని ఆయన అన్నారు. ఈనాడు మంత్రి సతీమణి శైలజారామయ్యర్ దేవాదాయ శాఖ కమీషనర్‌గా ఉండి ఇక్కడ డబ్బు ఏవిధంగా నొక్కెయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా కనబడుతుందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు అధిక మాసం కావడంతో హిందువులు ఈ మాసంలో పూజలు పుణ్యస్నానాలు చేయరని వారికి తెలుసునని, అయినా రూ.30కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వేసిన టెంట్లు షామియానాలు ఎండోమెంట్ నుంచే పెడుతారని, వాటికి అడిట్ ఉండదని అడిగినా చెప్పరన్నారు. అంత్యపుష్కరాలకు 40లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారని, గొప్పగా ప్రచారం చేయడంతో చిరు వ్యాపారులు పుష్కరాల్లో ఏదో కొంత ఆదాయం పొందవచ్చని పెద్ద ఎత్తున సామగ్రిని తెచ్చి పెట్టుకున్నారని, కానీ ఇప్పటి వరకు భక్తులు రాక ఐదుశాతం కూడా వ్యాపారం జరుగలేదని తలలు పట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరు కూడా ఆర్థికంగా బలపడకుండా ఆర్థికంగా క్షీణించిపోయే పనులు చేస్తున్నారని ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. అంత్య పుష్కరాల్లో విఐపీలకు కల్పించిన సౌకర్యాలు సామాన్యులకు కల్పించలేదని, తెప్పోత్సవం, హారతీ కార్యక్రమాలు చేస్తున్నారని, అయితే ఎవరైనా విఐపీ వస్తున్నారంటే సామాన్యులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వీఐపీలపై చూపించిన శ్రద్ద సామన్యులకు చూపించకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, మొదటి రోజే మంథని బస్టాండ్‌లో హైదరాబాద్‌నుంచి వచ్చిన భక్తులకు బస్‌సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డారని ఆయన గుర్తు చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నోట్లు దండుకోవడానికే కార్యక్రమాలు చేస్తున్నారని, సాయంత్రం వేళలో లైటింగ్ పెట్టి షోపుటప్‌లు చేస్తున్నారని, ఇప్పటి వరకు సరస్వతీ అమ్మవారిపై మండపం పూర్తి చేయలేదని, రోడ్లు పనులు కాలేదన్నారు. బార్యాభర్తలు కాళేశ్వరంను ఏటీఎంలా మార్చుకుని వేల కోట్లు ఇక్కడే సంపాదించుకుంటున్నారని, ఓట్లు వస్తే నోట్ల సంచుల కోసం అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని ఆరోపించారు. ఆఖరుకు దేవుడి వద్ద కూడా దోచుకుంటూ కాళేశ్వరం ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే వాళ్లు ఇన్‌ఫర్మేషన్ ఎందుకు ఇస్తలేదని, తాను స్వయంగా ఆర్‌టీఐ పెట్టిన జవాబు ఇవ్వడం లేదన్నారు. అయితే వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నయని అప్పటికైనా దుద్దిళ్ల దంపతులు దోపిడి ఆపాలని, ప్రజల కోసం ఈ ప్రాంత ప్రతిష్ట, కాళేశ్వర ఆలయ ప్రసిద్ధి పెంచడానికి పని చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మట్టిలో పుట్టి ఈ ప్రాంతంతో సంబంధం ఉంది కనుకనే ఈ ప్రాంతం, ఇక్కడ ఆలయాలు బాగుండాలని అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ఉన్నామని అన్నారు. 40ఏండ్లు దుద్దిళ్ల కుటుంబానికి అధికారం ఇచ్చామని, ఆలయాలను అభివృద్ధి చేయాల్సిన కులంలో పుట్టిన మీరు ఆలయాలను నిర్వీర్యం చేయడం దౌర్భగ్యమన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

▪ ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు -- జ్ఞాపకాల సందడిలో విద్యోదయ పూర్వ విద్యార్థులు




కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, మే 31

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక శంకరానందన్ గార్డెన్‌లో సిల్వర్ జూబ్లీ అపూర్వ సమ్మేళనాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో మునిగిపోయి తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

కార్యక్రమం ఆరంభం నుంచే ఆత్మీయత, అనుబంధాలు, స్నేహ బంధాల పరిమళాలతో నిండిపోయింది. విద్యార్థి దశలో చేసిన చిలిపి చేష్టలు, తరగతి గదుల్లో జరిగిన సరదా సంఘటనలు, ఉపాధ్యాయుల బోధన విధానాలు, పరీక్షల సమయంలో ఎదురైన అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనాటి రోజులను కళ్లముందు నిలిపారు.

ఈ సందర్భంగా కొందరు పూర్వ విద్యార్థులు విద్యార్థుల వేషధారణలో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలకు ఆలస్యంగా రావడం, ఉపాధ్యాయులు ప్రశ్నలు అడగడం, విద్యార్థులు సమాధానాలు చెప్పలేక ఇబ్బందిపడటం, అల్లరి చేసిన వారిని ఉపాధ్యాయులు మందలించిన తీరు వంటి ఘటనలను హాస్యభరితంగా ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ ప్రదర్శనలు అక్కడున్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులను భావోద్వేగానికి గురిచేయడంతో పాటు నవ్వులు పూయించాయి.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము బోధించిన విద్యార్థులు నేడు వైద్య, విద్య, వ్యాపార, ప్రభుత్వ, ప్రైవేటు తదితర రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి ఆశీర్వాదాలు అందించారు.

తమ జీవితాలకు పునాది వేసిన గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేసిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా స్వాగతించి శాలువాలు కప్పి సన్మానించారు. గురు-శిష్య బంధానికి ప్రతీకగా జరిగిన ఈ సత్కార కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలు, పాఠశాల జ్ఞాపకాలపై రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి. పూర్వ విద్యార్థులు పరస్పరం కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుంటూ స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యెబూషి ఆర్యన్ కౌశిక్, ప్రధానోపాధ్యాయులు యెబూషి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ యెబూషి శ్రీనివాస్, మిడిదొడ్డి సమ్మయ్య, మర్రి అవినాష్, వెంకటేశ్వర్లు, మిల్కురి లక్ష్మీనారాయణ, రామూర్తి, చంద్రమౌళి, మధుసూదన్, రాజశేఖర్‌తో పాటు పూర్వ విద్యార్థులు డాక్టర్ ఊడుగుల సురేష్, బిట్ల రమేష్, శీలం మమత, పోనగంటి రవికుమార్, భవాని, ఆకుల సతీష్, జి. శ్రీనివాస్, మంజుల, రమేష్, పోనగంటి సతీష్, కిషన్, మహిపాల్, రాములు, స్వప్న, సుప్రజ, శైలజ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన ఈ అపూర్వ సమ్మేళనం పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు పాఠశాల జ్ఞాపకాలను మరోసారి సజీవంగా నిలిపింది. గురువులు, విద్యార్థులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుక అందరికీ చిరస్మరణీయంగా నిలిచింది.

## కార్మికుల సంక్షేమానికి పెద్దపీట.. కౌన్సిల్ నిర్ణయంపై యూనియన్ నాయకుల హర్షం



కరపత్రం ప్రతినిధి వేములవాడ

వేములవాడ మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా, ఈఎస్ఐ కార్డుల అమలుకు కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు ఆదివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులకు యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి దోహదపడే ఈ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సరిపెల్లి నరేష్, నాయకులు ముంజ రమేష్, బొడ్డు శ్రీనివాస్, సావనపల్లి శ్రీనివాస్, పందుల మల్లేశంతో పాటు సుమారు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

# సుడా రెండేళ్ల ప్రగతి అద్భుతం

▪ రెండేళ్ల ప్రగతి పై జూన్ 1 నుండి జూన్ 15 వరకు పక్షోత్సవాలు
▪ ముఖ్య అతిథులచే త్వరలో శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు
▪ రెండేళ్లలో ఘననీయ ప్రగతి సాధించాం
▪ త్వరలో కమర్షియల్ బిల్డింగు,ఐడీఎస్ఎంటి అందుబాటులోకి
▪ త్వరలో అంగారిక టౌన్ షిప్ కు అన్ని సౌకర్యాలు
▪ 30 కోట్లతో అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు, హైమాస్ట్ లైట్లు,స్ట్రీట్ లైట్లు కూడళ్ల సుందరీకరణ
▪ జూన్ 15 న సుడా ప్రగతి పై నివేదిక విడుదల
▪ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా ప్రగతి పై ప్రెస్ మీట్



కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 31

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రెండేళ్లలో అద్భుతమైన ప్రగతి సాధించిందని మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగిందని రాబోయే రోజుల్లో ఇంకా మరింత ముందుకు సాగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడించారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే 183 పనులకు గాను కోట్లతో రోడ్లు డ్రైనేజీలు,స్ట్రీట్ లైట్లు,హైమాస్ లైట్లు, కూడళ్ల సుందరీకరణ తదితర పనులు చేపట్టామని సుడాకు గతంలో గజం జాగ కూడా లేదని 800 గజాలలో 5 కోట్లతో కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నామని 20 సంవత్సరాల క్రితం కట్టి వదిలేసిన ఐడిఎస్ఎంటి మురికి కూపమై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని దాన్ని కోటిన్నరతో అభివృద్ధి చేసి ఇప్పుడు త్వరలో అందుబాటులోకి తీసుకరాబోతున్నామని, టవర్ ఏరియాకు వచ్చే వారికి 100 కార్లు 300 బైకులు పార్కింగ్ చేసుకోవడానికి అందుబాటులోకి వస్తుందని 40 షెట్టర్లు ఆధునీకరించామని వాటిని అద్దెకిస్తామని ఐడిఎస్ఎంటి వెనుక కోటి ఇరవై లక్షలతో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు టెండర్లు పిలిచామని త్వరలో శంకుస్థాపన చేస్తామని రాజీవ్ చౌక్ ను సుందరీకరించి 9 ఫీట్ల రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో ముఖ్య అతిథులచే శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఉంటాయని నరేందర్ రెడ్డి అన్నారు. జూన్ 1 నుండి జూన్ 15 వరకు సుడా ప్రగతి పై పక్షోత్సవాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ప్రతి రోజు శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఉంటాయని ఏడున్నర కోట్ల నూతన పనులకు టెండర్లు పిలిచామని అవి కూడా త్వరలో శంఖుస్థాపన చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ పక్షోత్సవాలలో అందరినీ భాగస్వాములను చేస్తామని రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్, చాడగొండ బుచ్చిరెడ్డి,టేల భూమయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,గుడిపాటి రమణారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి,జువ్వాడి అమరేందర్ రావు,కుర్ర పోచయ్య,దండి రవీందర్,జీడి రమేష్,మాసుంఖాన్,బషీర్,ఖలీల్, హనీఫ్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే గ్రేడింగ్‌లో వేములవాడ విద్యార్థుల సత్తా




▪ 10 మందికి బ్లాక్ బెల్ట్

కరపత్రం ప్రతినిధి వేములవాడ

కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన 10 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్, 3 మంది బ్రౌన్ బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ సీపీ గౌస్ ఆలం అభినందించి, ఆత్మరక్షణ విద్యల ప్రాధాన్యాన్ని వివరించారు. కరాటే మాస్టర్లు, శిక్షకులు విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్టులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు, శిక్షకులు పుల్లూరి శ్రీనివాస్, మర్రిపల్లి శ్రీనివాస్, కనికరపు రాజశేఖర్, కే. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డిస్పెన్సరీ మూత సరికాదు

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రచార కార్యదర్శి**

రామవరం సింగరేణి డిస్పెన్సరీ మూసివేత కుట్రను యాజమాన్యం తక్షణమే విరమించుకోవాలని, ఆస్పత్రిని పునరుద్దరించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రచార కార్యదర్శి వంగా వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ.. రామవరం ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబాలతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఈ వైద్యశాల ఎంతో కాలంగా వైద్య సేవలు అందిస్తోందని, ఈ ఆస్పత్రిలో కొత్త వైద్యుల నియామకం చేపట్టకుండా, కేవలం ఇద్దరు స్టాఫ్‌తో మందులు ఇచ్చేలా యాజమాన్యం కుట్రపూరితంగా మార్చిందని మండిపడ్డారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగి పదవీ విరమణ పొందడంతో, కొత్తవారిని నియమించకుండా ఆస్పత్రిని ఏకంగా సీల్ చేయడం సరైంది కాదన్నారు. ఈ ఆస్పత్రిని మూసివేయడం వల్ల స్థానిక కార్మిక కుటుంబాలు చిన్నపాటి వైద్య సేవలకు సైతం సుదూర ప్రాంతంలోని ప్రధాన వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి ఆర్థికంగా, శారీరకంగా తీవ్ర భారంగా మారుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం మొండివైఖరి వీడి తక్షణమే ఇక్కడ వైద్యులను, సిబ్బందిని నియమించి ఆస్పత్రిని యధావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో, రణస్థలంలో ఎప్పటికప్పుడు ప్రజాదర్బాలు నిర్వహిస్తున్నామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. శనివారం విజయనగరం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించారు. మిగతా వాటికి పరిష్కారం చూపాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి సేవలందించాలని, ప్రజలందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలని కూటమి పెరుగుతూ లక్ష్యమని చెప్పారు.